# టీ-మీడియా
మెయిన్
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 236
పేజీలు : 3
ఆదివారం 29 మార్చి, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


## అమరావతి చట్టబద్ధత

- శాసనసభ ఏకగ్రీవ ఆమోదం

**టీ మీడియా, మార్చి 28, అమరావతి :**




ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రాన్ని కోరే తీర్మానాన్ని శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరిగ్గా 11 గంటల 11 నిమిషాలకు స్వయంగా ప్రవేశపెట్టారు. అమరావతి చట్టబద్ధతకు అనుగుణంగా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్ని కోరుతూ సీఎం తీర్మానం ప్రవేశపెట్టారు. విభజన చట్టంలోని సెక్షన్ 5లోని సబ్‌సెక్షన్ 2లో 'ఎట్ అమరావతి (అమరావతిలో)' అన్న పదాన్ని చేర్చాలని తీర్మానించారు. సెక్షన్ 5కి సంబంధించి విభజన చట్టంలో ఇచ్చిన వివరణలో 'ఏపీ సీఆర్‌డీఏ చట్టం–2014 ప్రకారం నోటిఫై చేసిన కేపిటల్ సిటీ ప్రాంతాలతో సహా అమరావతి' అని చేర్చాలని ముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం ఈ తీర్మానంపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం చంద్రబాబు సమాధానం చెప్పారు.రాజధాని అమరావతిపై చరిత్రాత్మక తీర్మానికి అసెంబ్లీ జైకొట్టింది. 5 కోట్ల ఆంధ్రుల కలల రాజధాని అమరావతే అంటూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. కేంద్ర కేబినెట్ సమ్మతి తర్వాత ఈ తీర్మానం పార్లమెంట్ ముందుకు వెళుతుంది. అక్కడ ఆమోదం పొందాక ప్రభుత్వ రికార్డుల్లోకి ఎక్కుతుంది.

# మూసీ ప్రక్షాళనకు అడ్డుపడితే శివతాండవమే



- సీఎం రేవంత్ రెడ్డి
- ఓంకారేశ్వర ఆలయానికి భూమి పూజ

**టి మీడియా, మార్చి 28, హైదరాబాద్ బ్యూరో :**

ఈశ్వరుడి ఆశీర్వాదంతో మూసీ నది ప్రక్షాళన చేస్తామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎవరైనా అడ్డుపడితే రాష్ట్ర ప్రభుత్వం శివతాండవం చేస్తుందని హెచ్చరించారు. మూసీ నది ఒడ్డున మసీదు, చర్చి, గురుద్వారా కూడా నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ ప్రాంతం ఓ గొప్ప పర్యాటక ప్రాంతంగా మారబోతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గోదావరి నుంచి 20 టీఎంసీలను హైదరాబాద్?కు తరలిస్తామన్నారు. మూసీ నదిలో ఎప్పుడూ నీళు ఉండేవిధంగా చూస్తామన్నారు. మూసీ నది తీరాన ఓంకారేశ్వర ఆలయానికి భూమిపూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.



### భగవత్ కార్యక్రమంగా భావిస్తున్నాం

ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మించడం భగవత్? కార్యంగా భావిస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంచిరేవులలో ఈ కార్యక్రమం నిర్వహించడం దేవుడి నిర్ణయమని తెలిపారు. ఈ ప్రాంతానికి ఎంతో గొప్ప చరిత్ర ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. మూసీని బాగుచేయాలని గతంలో అనేకమంది ప్రయత్నించారని, ఆ అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం తమ అదృష్టమన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లోనే నాగరికత అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. దేశాల అభివృద్ధికి సముద్రాలు, నదులే ఆధారమన్నారు. నదీజలాలను సరిగా వాడుకోనట్లయితే ఎంతో నష్టమని వివరించారు. తెలిసో తెలియకో నదులను కలుషితం చేస్తున్నామన్న ఆయన, కాలుష్యం వల్ల వచ్చే సమస్యలేమిటో దిల్లీని చూస్తే తెలుస్తుందని అన్నారు.

8 ఎకరాల్లో రూ.700 కోట్లతో ఓంకారేశ్వర ఆలయాన్ని నిర్మిస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్ని విమర్శలు అడ్డంకులు వచ్చినప్పటికీ ముందుకెళ్తామన్నారు. చివరకు కాలుష్యం వెదజల్లే నదిగా మూసీని తయారైందన్నారు. మానవతప్పిదం వల్లే మూసీనదిలో కాలుష్యం పెరిగిందన్నారు. ఫలితంగా హైదరాబాద్? నగరమే కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. దిల్లీలో కాలుష్యం చూసైనా మనకు కనువిప్పు కలగాలన్నారు. మూసీ నది ప్రక్షాళన అత్యంత అవసరమని రేవంత్ రెడ్డి అన్నారు. డ్రైనేజ్?, పరిశ్రమల కాలుష్య ఉద్గారాలు కలిసి నల్గొండకు వెళ్తున్నాయని ఫలితంగా అక్కడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మూసీ నీటితో పంటలు పండే పరిస్థితి లేదన్నారు. నది పరివాహకంలో ఉండేవారికి అనేక జబ్బులు వస్తున్నాయన్నారు.

### ఆరునూరైనా ప్రాజెక్టును పూర్తిచేస్తాం

ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ మూసీని ప్రక్షాళన చేయాలని నిర్ణయించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాజకీయ లబ్ధి కోసం మూసీ ప్రక్షాళనను అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఎవరు అడ్డువచ్చినా మూసీని పునరుద్ధరిస్తామన్నారు. ఇది తమ శివదీక్ష అని ఆరునూరైనా ప్రాజెక్టును పూర్తిచేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రామప్ప ఆలయ నమూనాతో మంచిరేవులలో గుడి నిర్మిస్తున్నట్లుగా రేవంత్ రెడ్డి తెలిపారు. దక్షిణకాశీగా మారేలా ఈ పుణ్యక్షేత్రాన్ని తీర్చిదిద్దుతామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధిని చూపించి ఓట్లు అడగమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.



## అక్రమ మైనింగ్‌లపై సభలో దుమారం

- సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన సీఎం

**టీ మీడియా ,మార్చి 28 , హైదరాబాద్ సిటీబ్యూరో :**



మైనింగ్ అంశంపై శాసనసభ దద్దరిల్లింది. పద్దులపై చర్చలో భాగంగా గనుల అంశంపై హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్ అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. పొంగులేటిని ఉద్దేశిస్తూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై మండిపడిన మంత్రులు పదేళ్ల అక్రమాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ సభ్యులు వెల్‌లో బైఠాయించి నినాదాలు చేపట్టగా ఈ క్రమంలో ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. 2014 జూన్ 2 నుంచి అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు.

**నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్**

పద్దులపై చర్చలో భాగంగా అసెంబ్లీలో మైనింగ్ అంశం తీవ్ర దుమారం రేపింది. బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనుమతులు లేకుండా క్రషర్స్ నడుపుతోందని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించి మైనింగ్ చేపడుతున్నా ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. రక్షకులే భక్షకులయ్యారని ఆరోపించారు. ప్రభుత్వ ఖజానాకు తూట్లు పొడుస్తున్న అంశంపై సభాసంఘం వేయాలని డిమాండ్ చేశారు.

**శాఖాపరమైన విచారణ చేపడతాం**

హరీశ్‌రావు వ్యాఖ్యలను తప్పుపట్టిన మంత్రులు శ్రీధర్‌బాబు, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ పొంగులేటి పేరు ప్రస్తావించడాన్ని తప్పుపట్టారు. పదేళ్లలో ఇసుక, ఇతర మైనింగ్‌లో జరిగిన అక్రమాలపైనా నజర్ పెట్టాలని అమాత్యులు సూచించారు. మొత్తం వ్యవహారంపై శాఖాపరమైన విచారణ చేపడతామని గనుల శాఖ మంత్రి వివేక్ ప్రకటించారు.

### సీబీసీఐడీ విచారణకు ఆదేశం

మంత్రుల సమాధానాలతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ శాసనసభ్యులు అసెంబ్లీ వెల్ వద్ద బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఉపముఖ్యమంత్రి భట్టి విజ్ఞప్తి చేసినా శాంతించకపోవటంతో జోక్యం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా పదేళ్లలో అక్రమ మైనింగ్ చేపట్టిన సంస్థల అవినీతిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. మంత్రి పొంగులేటికి రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థతో సంబంధంలేదని సీఎం స్పష్టం చేశారు.

### నిరసన మధ్యే పద్దులకు శాసనసభ ఆమోదం

పద్దులపై చర్చ, మంత్రుల సమాధానం పూర్తయినట్లు ప్యానల్ స్పీకర్ ప్రకటించారు. 8 పద్దులకు శాసనసభ ఆమోదం తెలిపింది. బీఆర్ఎస్ సభ్యుల నిరసన మధ్యే పద్దులకు ఆమోద ముద్ర వేసింది. 2025–26 అదనపు వ్యయ అంచనాను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టారు. అనంతరం శాసన సభ వాయిదా పడింది.

## రేడియం స్టిక్కర్ దందా

- రూ80 నుంచి రూ.500కు పెంచి వసూల్లు

**టీ మీడియా ,మార్చి 28 , హైదరాబాద్ సిటీబ్యూరో :**



ప్రమాదాల నివారణ కోసం రాత్రి సమయాల్లో వాహనాలు స్పష్టం గా కనిపించడం కోసం రెక్ట్రో రిఫ్లెక్టివ్ టేప్ (రేడియం స్టిక్కర్) అతికించడం తప్పనిసరి. దీన్ని వాహనదారుల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్య త రవాణా శాఖపై ఉంటుంది. ఫలితంగా రాత్రి వేళలో ప్రమాదాలు తగ్గుముఖం పడుతాయి. కానీ ఆర్టీఏ తీరు ఇందుకు విరుద్ధంగా ఉన్నది. ప్రమాదాల నివారణ లక్ష్యాన్ని పక్కకు పెట్టి ఏజెన్సీలకు ఆదాయం కట్టబెట్టే నిర్ణయా లు చేసింది. రేడియం స్టిక్కర్లంటేనే బెంబేలెత్తేలా ధరలు పెంచింది. గతంలో రూ.100 లోపు స్టిక్కర్ ధర ఉంటే ఇప్పుడు ఆ ధరలు ఆకాశన్నంటాయి. గతంలో ఒక్క ఆటోకు రేడియం స్టిక్కర్ వేయాలంటే రూ.80 మాత్ర మే ఖర్చయ్యేది.కానీ ఇప్పుడు రూ.500 వసూలు చేస్తున్నారు. వాహనదారులపై పన్ను ల భారం పెంచడమే లక్ష్యంగా తీసుకుంటున్న రవాణా శాఖ నిర్ణయాలపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటి వరకు లైఫ్‌ట్యాక్స్, సర్వీస్ చార్జీ, ఫ్యాన్సీ నంబర్ల బిడ్డింగ్ ధరలు, రోడ్డు సెస్ పెంచిన ఆర్టీఏ తాజాగా రేడియం స్టిక్కర్ల ధరలు కూడా పెంచడంతో వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కొన్ని ఆర్టీఏ కార్యాలయాల్లో ఫిట్‌నెస్‌లు నిలిపివేశారు. పాత స్టిక్కర్లు ఉన్న వాహనాలు కూడా నిర్ణీత గడువులో క్యూఆర్ కోడ్ ఉన్న స్టిక్కర్లను అతికించుకోవాలని రవాణా శాఖ ఆదేశాలు జారీ చేయడం గమనార్హం.

**ఏజెన్సీల ఆధిపత్యం :** రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ స్టిక్కరింగ్‌ను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించడంపై వాహన సంఘాల జేఏసీ నాయకులు మారయ్య, సత్తిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రవాణా కార్యాలయానికి వచ్చే ప్రతి వాహనానికీ ముందుగా కొలతలు తీస్తున్నారు. ఆ తర్వాత స్టిక్కర్ వేస్తున్నారు. ఫొటోలు తీస్తున్నారు. ఫీజు చెల్లింపు లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. ఇవ్వన్నీ పూర్తయ్యాకనే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ జారీ చేస్తున్నారు. ఈ తతంగం అంతా ఆర్టీఏ కార్యాలయాల్లో ప్రైవేట్ ఏజెన్సీలే నడుపుతున్నాయి. కాగా, మీటర్‌కు రూ.150 చొప్పున స్టిక్కర్ చార్జీ విధిస్తున్నారు. వాహన పరిమాణం ఎంత ఉంటే అంత మొత్తాన్ని వసూలు చేస్తున్నారు. చిన్న వాహనానికి రూ.2 వేల వరకు ఖర్చవుతుండగా, పెద్ద వాహనాలకు రూ.9 వేల వరకు బిల్లు పడుతున్నదని వాహనదారులు వాపోతున్నారు. ప్రైవేట్ ఏజెన్సీల ప్రవేశంతో స్థానికుల ఉపాధిపై దెబ్బపడింది.

## వానాకాలం వరకు తగినన్ని యూరియా నిల్వలు

- వాడకాన్ని క్రమబద్ధీకరించాలని కేంద్ర ప్రభుత్వ సూచన

**టి మీడియా, మార్చి 28, ఢిల్లీ బ్యూరో :**

మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధం ప్రభావం భారత్‌లో యూరియా, ఇతర ఎరువుల పంపిణీపై అంతగా ఉండదని, రానున్న వర్షాకాలం సీజన్ ఆరంభం వరకు సరిపడా నిల్వలు ఉన్నాయని కేంద్రం స్పష్టం చేసింది. ప్రపంచ మార్కెట్‌లో యూరియా ధరలు 12 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగినప్పటికీ మన దేశంలో పెంపు ప్రసక్తే లేదని పేర్కొంది. అంతర్జాతీయంగా సప్లై చైన్?లో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముందస్తు నిల్వలపై దృష్టి సారించడం వల్ల సంక్షోభ నివారణకు తోడ్పడుతోందని తెలిపింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను పంపింది. యూరియా, ఇతర ఎరువుల నిల్వల స్థితిగతులపై అన్ని రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలని, వాటి వాడకాన్ని క్రమబద్ధీకరించాలని, జీవ ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించాలని కేంద్రం సూచించింది.ఇప్పటికే 61.14 లక్షల టన్నుల నిల్వలు : ప్రస్తుతం మన దేశంలో యూరియా నిల్వలు 61.14 లక్షల టన్నుల మేరకు ఉన్నాయి. ఇది గతేడాది ఇదే సమయంలో ఉన్న 55.22 లక్షల టన్నుల కంటే 5.92 లక్షల టన్నులు ఎక్కువ. మరోవైపు దేశీయ ఉత్పత్తి కూడా 23 శాతం పెరిగి, దినసరి 67,000 టన్నులకు చేరింది. యుద్ధ వాతావరణం ఉన్నప్పటికీ ఇటీవల ఓడరేవులకు 10 లక్షల టన్నుల మేర యూరియా చేరుకుంది. దేశీయ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ నెలాఖరు వరకు యూరియా దిగుమతుల అనుమతిని కేంద్రం పొడిగించింది. యూరియా ఉత్పత్తికి కీలకమైన సహజ వాయువును ఫెర్టిలైజర్ ప్లాంట్లకు నిరంతరం సరఫరా చేయాలని ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసింది.మన దేశంలో యూరియా తయారీ ప్రక్రియలో




ఉపయోగించే సహజ వాయువులో 41 శాతం ఖతార్ నుంచే దిగుమతి చేసుకుంటున్నాం. పశ్చిమ ఆసియాలో యుద్ధ పరిస్థితుల కారణంగా ఆ సరఫరా నిలిచిపోయి, ఉత్పత్తి తగ్గింది. దీంతో కేంద్రం రష్యా, మొరాకో, బెలారస్ తదితర దేశాల నుంచి ఎరువులు, గ్యాస్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తోంది.దేశానికి యూరియా దిగుమతులు పశ్చిమాసియా దేశాలైన ఒమన్ (46%) నుంచి అత్యధికంగా, యూఏఈ(6%), సౌదీ అరేబియా(9%)ల నుంచి ఉంటాయి. ప్రస్తుతం ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ఈ మూడు దేశాల నుంచి దిగుమతులు ఆగిపోయాయి. మే వరకు సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ, జూన్ నుంచి డిమాండ్ పెరుగే అవకాశం ఉందని జూన్–సెప్టెంబరు కాలానికి కొత్త దిగుమతులు అవసరం అవుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రత్యామ్నాయంగా రష్యా, అమెరికా, కెనడా, నైజీరియా దేశాల నుంచి దిగుమతులు చేసుకోవాలని యోచిస్తోంది.

**రాష్ట్రంలో అప్రమత్తం**

కేంద్రప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. వానాకాలం సీజన్‌కు 10.50 లక్షల టన్నుల యూరియా అవసరం ఉంటుంది. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో వానాకాలం సీజన్ కాస్త ముందుగానే ప్రారంభమవుతుంది. మొత్తం సాగు విస్తీర్ణంలో దాదాపు 70% పంటలు ఈ సీజన్?లో వేస్తారు. 2024 మే నాటికి 4.65 లక్షల టన్నుల నిల్వలు అందుబాటులో ఉండటంతో యూరియా సరఫరా సజావుగా సాగింది. గతేడాది(2025లో) వానాకాలం సీజన్‌లో 1.99 లక్షల టన్నుల ప్రారంభ నిల్వలే ఉండటంతో ఎరువుల సరఫరాలో ఇబ్బందులు తలెత్తాయి.అందుకే రాబోవు సీజన్ కోసం ఏప్రిల్, మే నెలల్లో బఫర్ స్టాక్?ను ఏర్పాటు చేయడం ద్వారా జూన్ తర్వాత పెరిగే డిమాండ్‌ను సులభంగా తట్టుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.. ఈ నేపథ్యంలో ఏప్రిల్, మే, జూన్ నెలలకు ప్రతినెలా 2 లక్షల టన్నుల యూరియాను కేటాయించాలని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు లేఖ రాశారు.

**నానో, జీవ ఎరువులపై దృష్టి**

యూరియాకు రాయితీ అధికంగా ఉండటం, ఎక్కువ పంట దిగుబడులకు ఉపకరిస్తుందనే నమ్మకంతో రైతులు ఇతర ఎరువుల కంటే దీన్నే ఎక్కువగా వాడుతున్నారు. పంజాబ్, బిహార్, తెలంగాణ తదితర రాష్ట్రాల్లో యూరియా వాడకం 61 శాతంగా ఉంది. మితిమీరిన రీతిలో యూరియా వాడకం వల్ల నేల సారం దెబ్బతింటోంది. అందువల్ల అన్నదాతలు నానో, జీవ ఎరువుల వైపు మళ్లించాలని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలకు సూచన చేసింది.

## ఉస్మానియా బిస్కెట్లలో విషం..

- వెలుగులోకి భయంకర నిజాలు..

**టి మీడియా, మార్చి 28, హైదరాబాద్ బ్యూరో :**




హైదరాబాద్‌లో ఆహార భద్రతపై ఆందోళన కలిగించేలా మరో ఘటనవెలుగులోకి వచ్చింది. నగరంలోని అంబర్‌పేట్ ప్రాంతంలో ఉస్మానియా బిస్కెట్లు తయారు చేస్తున్న ఓ ఫ్యాక్టరీపై పోలీసులు అకస్మాత్తుగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో బయటపడిన వివరాలు మరింత కలవరపెడుతున్నాయి. ఆవురావురుమని ఉస్మానియా బిస్కెట్లను తినే ఫుడ్ లవర్స్‌కి.. ఈ చేదునిజాలు భయపెట్టేలా ఉన్నాయి. బిస్కెట్లు చూడగానే ఆకర్షణీయంగా, మంచి రంగులో కనిపించడం కోసం సదరు ఫ్యాక్టరీ యాజమాన్యం ప్రాణాంతకమైన రసాయనాలను ఉపయోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. సాధారణ ఆహార రంగులకు బదులుగా, రకరకాల కెమికల్స్ కలిపి కొత్త రంగులు సృష్టిస్తున్నట్లు దాడుల్లో తేలింది. ఈ రసాయనాలు శరీరంలోకి వెళ్తే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**కుళ్లిన గుడ్లు.. అపరిశుభ్ర వాతావరణం**

అత్యంత దారుణమైన విషయం ఏమిటంటే.. బిస్కెట్ల తయారీలో వాడే ముడి సరుకులో నాణ్యత మచ్చుకైనా లేదు. తక్కువ ధరకు వస్తున్నాయని కుళ్ళిపోయిన, పాడైన గుడ్లను యథేచ్ఛగా వాడుతున్నట్లు అధికారులు ఆధారాలతో సహా పట్టుకున్నారు. ఫ్యాక్టరీ లోపల కనీస పరిశుభ్రత పాటించకుండా, ఈగలు ముసురుతున్న మురికి వాతావరణంలో బిస్కెట్లను తయారు చేస్తున్నారు. మనం ఎంతో ఇష్టంగా తినే బిస్కెట్లు ఇంతటి నరకప్రాయమైన చోట తయారవుతున్నాయా అని అధికారులు సైతం విస్మయం వ్యక్తం చేశారు.

**యాజమాన్యంపై ఉచ్చు.. :** ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫ్యాక్టరీపై పోలీసులు కేసు నమోదు చేసి.

మిగతా 3లో..

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ

**టీ మీడియా, మార్చి 27, చెన్నై :**

ఏప్రిల్ 23న జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు అధికార డీఎంకే 164 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. డీఎంకే అధ్యక్షుడు, తమిళనాడు సీఎం స్టాలిన్ మరోసారి కొళత్తూరు నుంచే పోటీ చేయనున్నారు. ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ తిరిగి చేపాక్–ట్రిప్లికేన్ నుంచి బరిలో దిగుతున్నారు. అన్నాడీఎంకే నుంచి బహిష్కృతులై, ఇటీవల డీఎంకేలో చేరిన మాజీ సీఎం ఓ. పన్నీర్‌సెల్వంకు ఆయన సిట్టింగ్ స్థానమైన బోడినాయకనూర్ నుంచే డీఎంకే టికెట్ ఖరారు చేసింది.

**సీట్ల పంపకం జరిగిందిలా!**

సెక్యులర్ ప్రోగ్రెసివ్ అలయన్స్‌కు నాయకత్వం వహిస్తున్న ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే), మిత్రపక్షాలైన కాంగ్రెస్, వామపక్షాలు , వీసీకే, డీఎండీకే, తదితర పార్టీలతో సీట్ల పంపకాలను పూర్తి చేసింది.



ప్రధాన మిత్రపక్షమైన కాంగ్రెస్‌కు 28 స్థానాలు కేటాయించారు. ప్రేమలత విజయకాంత్ నేతృత్వంలోని దేశీయ ముర్పోక్కు ద్రవిడ కజగం (డీఎండీకే) పార్టీకి 10 స్థానాలు దక్కాయి. విదుతలై చిరుతైగళ్ కచ్చి (వీసీకే) పార్టీకి 8 స్థానాలు కేటాయించగా, సీపీఎం, సీపీఐ చెరో 5 స్థానాల్లో పోటీ చేయనున్నాయి. వైకో నేతృత్వంలోని మరుమలర్చి ద్రవిడ మున్నేట్ర కజగం (ఎండీఎంకే) పార్టీకి మధురై సౌత్ సహా 4 స్థానాలు ఇచ్చారు. కాగా మిత్రపక్షాలకు చెందిన మరో 11 మంది అభ్యర్థులకు కూడా సీట్లు కేటాయించారు. అయితే వీరు డీఎంకే పార్టీ గుర్తు అయిన 'ఉదయించే సూర్యుడు'పైనే బరిలోకి దిగుతున్నారు.తమ కూటమి సీట్ల పంపకం విషయంలో జరిగిన జాప్యంపై డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ స్పందించారు. కూటమిలోని పార్టీలు, తమ మధ్య సమతుల్యమైన ఒప్పందం కుదుర్చుకోవడానికి చాలా ఓపికగా చర్చలు జరిపాయని, అందుకే ఇంత సమయం పట్టిందని అన్నారు.

**కీలక స్థానాలు ఇవే!** ఈసారి మంత్రి సెంథిల్ బాలాజీ–కరూర్ స్థానం

మిగతా 3లో..

# డ్రైవింగ్ లైసెన్స్‌లు, ఆర్సీలు డైరెక్టుగా ఇంటికే



- ఆర్టీవో కార్యాలయాల నుంచే డిస్పాచ్

**టి మీడియా, మార్చి 28, హైదరాబాద్ బ్యూరో :**

తెలంగాణలో వాహనాల రిజిస్ట్రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులను దారి మళ్లించకుండా నేరుగా వాహనాదారుల ఇంటికే చేర్చేలా కొత్త విధానానికి సీఎం ఆమోదం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 61 ఆర్టీవో కార్యాలయాల నుంచి ఈ కార్డులు సంబంధిత వ్యక్తులకు పంపిస్తున్నారు. ఇకపై సెంట్రలైజ్డ్? ప్రింటింగ్?, డిస్పాచ్? పద్ధతిని ప్రవేశపెట్టనున్నారు. ఈ విధానానికి ఇటీవల జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ ?రెడ్డి గ్రీన్? సిగ్నల్? ఇచ్చారు.

**క్షేత్రస్థాయి తనిఖీలో ఇబ్బందులు**

రాష్ట్రంలో ఏడాదికి సుమారు 4.70 లక్షల డ్రైవింగ్? లైసెన్సులు జారీ అవుతున్నాయి. దాదాపు 9.90 లక్షల వాహనాలు రిజిస్టర్? అవుతున్నాయి. అయితే ఈ రెండు కలిపి ఏడాదికి వాహనదారులకు 14-15 లక్షల కార్డులను చేరవేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆర్సీ, లైసెన్సు కార్డులు పంపిణీ చేయడానికి కొన్ని వారాల నుంచి నెలల సమయం పడుతోంది. గతంలో అవినీతి నిరోధక శాఖ నిర్వహించిన తనిఖీల్లో వందలాది లైసెన్సులు, ఆర్సీలు వివిధ ఏజెంట్ల వద్ద నిల్వ ఉండటం గమనార్హం. మరోవైపు కార్డులు చేతికి అందకపోవడం వల్ల ట్రాఫిక్? పోలీసులు, రవాణా శాఖ నిర్వహించే క్షేత్రస్థాయి తనిఖీల్లో వాహన యజమానులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

**ఈ నిర్ణయానికి కారణం అదేనా? :**

ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించడానికి ఏజెంట్ల వద్దకు కార్డులు వెళ్లి, మధ్యలో నిలిచిపోకుండా నేరుగా వాహనదారుడి ఇంటికే చేరేలా చర్యలు తీసుకున్నారు. ఇదివరకు ఈ కార్డుల కోసం వాహనదారులు కార్యాలయాలు వెళితే కార్డులు ఎప్పుడో పంపించేశామని చెప్పి అధికారులు వారి మీదకు రాకుండా తప్పించుకునేవారు. దీంతో వాహనదారులు పోలీస్? స్టేషన్?లో ఫిర్యాదు చేసి, ఎఫ్?ఐఆర్? తీసుకుని మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి ఎదురయ్యేది. ప్రస్తుతం ఆర్సీలు, లైసెన్సులు ఆర్టీవో కార్యాలయాల పరిధిలోనే ప్రింట్? అయ్యాక అక్కడి నుంచే డిస్పాచ్? అవుతున్నాయి. వివిధ కారణాల వల్ల ఇక్కడ ముద్రణ జాప్యం అవుతోంది. ప్రస్తుతం సెంట్రలైజ్డ్? విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఒకే కేంద్రం నుంచి ఇవి జారీ అవుతాయి.

**యూజర్ ఛార్జీలూ రవాణా శాఖకు**

వివిధ రకాల పన్నులు, ఫీజులతో రవాణా శాఖకు ఏడాదికి రూ.6,700 కోట్ల నుంచి రూ.6900 కోట్ల వరకు ఆదాయం వస్తోంది. ఇందులో దాదాపు రూ.135 కోట్లు వినియోగదారుల ఛార్జీలు ఉంటాయి. ఈ నిధులను రవాణా శాఖకే కేటాయించడానికి ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి అంగీకరించినట్లు తెలిపారు.

**చలాన్లు కట్టకపోతే డ్రైవింగ్ లైసెన్స్ కట్**

రోడ్లపై పదేపదే నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినా, ట్రాఫిక్ చలాన్లు సకాలంలో చెల్లించకుండా వదిలేసినా మీ డ్రైవింగ్? లైసెన్స్?, వాహనం ఆర్సీ ఫ్రీజ్? కావచ్చు. వెంటనే వాటికి సంబంధించిన ఆర్టీఏ సేవలకు అంతరాయం కలుగుతుంది. త్వరలో ఈ ప్రక్రియను అమలు చేసేందుకు రవాణా శాఖ సిద్ధమవుతోంది. ట్రాఫిక్? జరిమానాలపై వాహనదారుల నుంచి వస్తున్న ఫిర్యాదులను మరింత వేగంగా, పారదర్శకంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకురానుంది. కేంద్ర వాహన నిబంధనల ప్రకారం జరిమానాలపై అభ్యంతరాలను పరిష్కరించేందుకు గ్రీవెన్స్? రెడ్రెసల్? అథారిటీని నియమించనుంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక నోటిఫికేషన్? త్వరలోనే రానుంది.



# గదుల నిర్మాణానికి శంకుస్థాపన

**టీ మీడియా, మార్చి 28, అమరచింత:**

వనపర్తి జిల్లా అమరిచింత మండలంలో అమర చింత పట్టణ వాసి బీజేపీ పంజాబ్ చండీగఢ్ సంఘటన కార్యదర్శి మంత్రి శ్రీనివాస్ కి అమరచింత జెడ్ పి హెచ్ ఎస్ గర్ల్స్ పాఠశాల విద్యార్థులు రూములు లేక పడుతున్న బాధ విషయాన్ని లోకల్ బీజేపీ నాయకులు ఆయన దృష్టికి తీస్కొని పోగా మంత్రి శ్రీనివాస్ అభయ ఫౌండేషన్ తో సంప్రదింపులు జరిపి 56 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో అదనపు గదుల నిర్మాణం కి ఒప్పుకోవడం జరిగిందఅని పాలమూరు ఎంపీ అరుణమ్మ మంత్రి శ్రీనివాస్ గూర్చి సభా ముఖంగా తెలియజేశారు.మంత్రి శ్రీనివాస్ పట్టణం మరింత అభివృద్ధి కి తన వంతు సహకరిస్తారని అదనపు తరగతి గదుల శంకుస్థాపన నిర్మాణం ద్వారా ఇది పట్టణానికి తన మొదటి అడుగు గా ఈ ప్రాంత అభివృద్ధికి అందుకు పార్లమెంట్ ఎంపీ అరుణమ్మ సహకారం కూడా ఉంటుందని తెలిపారు. బాలికల సంఖ్య ఎక్కువ ఉండి అదనపు గదులు కొరకు విద్యార్థుల మరియు పట్టణ ప్రజల బాధ తీర్చాడని, ఎస్ ఎన్ సి అడ్వాన్స్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థచే 56 లక్షల రూపాయల ఫండ్ ద్వారా 4 గదుల నిర్మాణం చేస్తున్నారు. మూడు నెలల సమయంలో ఈ పనులు పూర్తవుతాయని ఆమె తెలిపారు. పేద విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలని , విద్య మన ఆస్తి కావాలని, రాజకీయాలు ఎన్నికల వరకే ఉండాలని తర్వాత అందరూ అభివృద్ధికి కృషి చేయాలని ఆమె కోరారు. అమరచింతలో ప్రభుత్వ జూనియర్ కాలేజీకి కృషి చేస్తానని, పాఠశాలల్లో మౌలిక వసతులు ప్రభుత్వ ఉపాధ్యాయుల భర్తీకి కృషి చేస్తానని, ఎస్బిఐ బ్యాంకు స్థాపనకు జోనల్ మేనేజర్ తో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ చైర్మన్ బాలచందర్, వాసుదేవరావ్ దేశాయి ప్రకాష్ రెడ్డి మహంకాళి శ్రీనివాస్ ,స్కూల్ హెచ్ఎం శారదమ్మ ,కౌన్సిలర్ మెర్వరాజు, అశోక్ లక్ష్మి , బిజెపి నాయకులు శ్రీనివాస్ నాయక్ లావణ్య తదితర నాయకులు పాల్గొన్నారు.



## మైనార్టీ ప్రీమియర్ లీగ్ ప్రారంభించిన చైర్మన్

**టీ మీడియా ,మార్చి 28 ,పెబ్బేరు :**

శనివారం పెబ్బేరు పట్టణంలోనీ స్థానిక మైనార్టీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మైనార్టీ ప్రీమియర్ లీగ్ ఎం పి ఎల్ సీజన్ 10 క్రికెట్ టోర్నమెంట్ పెద్ద ఎత్తున ప్రారంభమైంది స్థానిక పిపిఎల్ క్రీడ మైదానంలో నిర్వహించిన ఈ వేడుకకు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై టాస్ వేసి లీగ్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మైనార్టీ యువత గత పదేళ్లుగా నిరంతరాయంగా ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడం అభినందనీయమన్నారు నిత్యం పనులతో ఒత్తిడికి గురయ్యే యువతకు క్రీడలు మంచి ఉపశమనాన్ని ఇస్తాయని శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తితో రాణించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లరెడ్డి వార్డు కౌన్సిలర్ లు హరి శంకర్ నాయుడు దాసరి జమ్ములమ్మ సౌజన్య దిలీప్ కుమార్ రెడ్డి పర్వీన్ షకీల్ జననీ హాస్పిటల్ డాక్టర్ ఇ భరత్ కుమార్ రెడ్డి నిజాం నరసింహ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ఫైల్లు మేనేజ్మెంట్ సిస్టంతో ఇబ్బందులు

- గంటలు తరబడి లైన్లో నిలబడుతున్న ప్రజలు

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**



వనపర్తి మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో విద్యార్థుల పైచదువుల కొరకు, కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్ల కొరకు, ఎస్సీ కార్పొరేషన్ లోన్ లకు కులము, ఆదాయము సర్టిఫికెట్, స్థానికము సర్టిఫికెట్ కొరకు దరఖాస్తుదారులు జి.పి.ఓల దగ్గర గంటల తరబడి సతమతం అవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని అధికారిక ఫైలు ఆన్లైన్ ఫైల్లు మేనేజ్మెంట్ సిస్టం( ఈ ఆఫీస్.) ద్వారా మాత్రమే నిర్వహించాలని ఆర్థిక శాఖ అన్ని శాఖలను ఆదేశించింది. అని ఈ మేరకు వనపర్తి తాసిల్దార్ కార్యాలయంలో వివిధ సర్టిఫికెట్ల కొరకు వచ్చిన దరఖాస్తుదారులకు ఫైల్ మేనేజ్మెంట్ సిస్టం( ఈ. ఆఫీస్) అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు అన్ని ఆన్లైన్ లోనే జరగాలని కోరుతోంది. వనపర్తి తాసిల్దార్ కార్యాలయంలో జి.పి.ఓలు.ఆన్లైన్ ఫైల్ సిస్టం (ఈ ఆఫీస్ ) యాప్ లో మీసేవ దరఖాస్తులను నకల్ (సర్టిఫికెట్లను) వెరిఫికేషన్ చేసుకోవడము ప్రజలకు ఇబ్బందిగా మారింది. కేంద్రీయ విద్యాలయానికి అడ్మిషన్లకు,ఎస్సీ కార్పొరేషన్ లోన్లకు సమయం తక్కువగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.మీసేవ దరఖాస్తుల నకల్ (సర్టిఫికెట్లను) వెరిఫికేషన్ చేయడానికి జిపిఓలకు ఒక్కొక్కటి దాదాపు 5 నుంచి పది నిమిషాల సమయం పడుతుంది. అనంతరం అర్ఐ దగ్గర పది నిమిషాల సమయం పడుతుంది.దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతూ గంటల తరబడి లైన్లో నిలబడాల్సి వస్తుంది.

## హిందూ వాహిని కన్వీనర్ అభిలాష్ హౌదేకార్

**టీ మీడియా, వనపర్తి మార్చి 28, వనపర్తి బ్యూరో :**



కేశవ స్మారక కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యక్తల సమావేశంలో మాట్లాడుతూ రాష్టంలో విద్య శాఖకు ప్రత్యేక మంత్రి లేకపోవడం,అధికారులలో నిర్లక్ష్య ధోరణి ఉన్నందునే ఇవాళ వ్యవస్థ పక్కదారి పడుతుంది . ప్రైవేట్ యాజమాన్య పాఠశాలలు ఇష్టనుసారంగ వ్యవహారిస్తూ అర్హత లేని వారికి విద్యాలయాలలో, పాఠశాలలో చేర్పించుకోవడం వలన వారికి అవగాహన లేకపోవడం వల్లనే ఆడపిల్లలపై ఇలాంటి సంఘటనలు జరుగుతున్నయి.విద్య సంస్థలలో అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్ తో కమిటీ ఏర్పాటు చేసి అందరి మంచి చేడుల గురించి అవగాహన సదస్సులు కల్పించాలి.విద్యార్థినిలకు కేర్ టెకర్ గా మహిళలనే నియమించాలి. అధ్యాపకులకు, కేర్ టెకర్, వార్డెన్ లకు అవగాహన సదస్సు నిర్వహించకపోవడం, సీసీ కెమెరాలు లేకపోకడం, బాత్రూం లు సరిగ్గా లేకపోవడం ఇలాంటి చిన్న చిన్న సమస్యలే పెద్ద వాటికీ దారితీస్తేవి అని జిల్లాలో పెబ్బేర్ వంటి ప్రాంతాల్లో పలు చోట్ల మైనర్ పిల్లలపై అఘాత్యాలకి పాల్పడుతున్నావారిని వృత్తిని ( ప్రవైట్, ప్రభుత్వ విద్య సంస్థలు )నుండి తొలగించి వారికీ ఎందులోనూ జాబ్ రాకుండా చర్యలు తీసుకోవాలి. ఒక పక్క కేంద్ర ప్రభుత్వం ఆడపిల్లల చదువు,ఉన్నతి కోసం భేటీ భచావో భేటీ పడావో, అమ్మాయిల రక్షణ కోసమే బలమైన చట్టాలు ప్రవేశపెట్టినది అని మనం గ్రహించాలి.అఘాత్యాలకి పాల్పడిన నిందితులకు కఠిన శిక్ష వేయాలి అన్యాయం జరిగిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలబడాలని హిందూ వాహిని జిల్లా శాఖ తరుపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కన్వినర్ అరుణ్ గోడ్, పోలె పల్లి అరవింద్, పట్టణ కన్వీనర్ నంద, శ్రీ చరణ్ , సిద్దర్థ,సాయి కుమార్, వికాస్, వంశీ తదితర హిందూ వాహిని కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుని మరణం తీరని లోటు

- బారాస జిల్లా ప్రతినిధి వాకిటి శ్రీధర్

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**



గోపాల్ పేట్ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పొట్లపల్లి రఘురామారావు ప్రథమ వర్ధంతి శినివారం కేశంపేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. వాకిటి శ్రీధర్ తో పాటు వారికి నివాళులర్పించిన మాజీ గొర్రెల గొర్రెల కాపరుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ జనుంపల్లి బీచుపల్లియాదవ్, మాజీ సింగిల్ విండో ఉపాధ్యక్షులు పోతులపల్లి రాజుతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ ఉమ్మడి గోపాల్పేట మండలం ప్రజలకు రఘురామారావు పేరు అంటే తెలియని వారు. లేరు, గడిచిన 40 సంవత్సరాలుగా మండల ప్రజలకు విశేష సేవలు అందించినటువంటి ఆ మహనీయుని మరణం బీఅర్ఎస్ పార్టీకి తీరని లోటు అని వాకిటి శ్రీధర్ తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీకి గోపాల్పేట మండల ప్రజలకు తీరని లోటుగా అక్కడి ప్రజలు చేర్చుకుంటున్నటువంటి విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ బిల్డర్ కుడికిళ్ల భాస్కరరావు, ప్రముఖ హై కోర్ట్ న్యాయవాది వెంకటేశ్వర్ రావు, రామారావు, నారాయణరావు, గోపాలరావు, ప్రవీణ్ రావు, చలపతిరావు, నరేందర్ రావు, పుష్పరాజ్ రావు, దత్తు రావు, నరేంద్రరావు, రాంబాబు రావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# టీ మీడియా కథనానికి స్పందించిన అధికారులు

- హర్షం వ్యక్తం చేసిన కాలనీవాసులు

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**





వనపర్తి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంతో పట్టణ ప్రజానీకం ఇక్కట్లు తీవ్రమవుతున్నాయి. రోడ్ల పక్కనే చెత్తాచెదారం డంప్ చేస్తుండడంతో అక్కడ మినీ డంపింగ్ సెంటర్లుగా దర్శనమిస్తున్నాయి. వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి ఎమ్మెల్యే కాలనీ నంది హిల్స్ లో మిల్లు దగ్గర రోడ్డు పక్కనే చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోవడంతో ఆ ప్రాంతం అంతా దుర్గంధం వ్యాపించింది. పాదాచారులు, వాహనదారులు ఆవైపు వెళ్లడానికి కూడా ఇబ్బంది ఎదుర్కొన్నారు. ఇళ్ళమధ్య డంపింగ్ యార్డ్ ను తలపించేలా చెత్త నిల్వలు పేరుకుపోయినప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తూ ఈ విషయం టీ మీడియా ప్రతినిధికి తెలపడంతో కాలనీలో చెత్తాచెదరంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు అని శనివారం టీ మీడియాలో ప్రచురితమైన కథనానికి స్పందించిన మున్సిపల్ అధికారులు శనివారం ఉదయం మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వెంటనే స్పందించిన మున్సిపల్ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.


GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా

సామాజికం ... ప్రజల పక్షం...

epaper.www.tmedia.net.in YouTube facebook

టీ-మీడియా

కాలనీలో చెత్తాచెదారంతో...

ప్రజలు తీవ్ర ఇబ్బందులు

- పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ముక్కు మూసుకుని వెళ్తున్న బాటసారులు

TMedia Epaper MAIN- March 28, 2026

https://epaper.tmedia.net.in/clip/51618

## కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేసేవారికే పదవులు

**టీ మీడియా ,మార్చి 28, పెబ్బేరు:**



శనివారం పెబ్బేరు పట్టణంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డి సి సి అధ్యక్షులు శివసేన రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసే దిశగా నూతన కమిటీ లను ఏర్పాటు చేయడానికి పెబ్బేరు మున్సిపాలిటీ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మున్సిపాలిటీ ముఖ్య నాయకులు సన్నాహక సమావేశంలో ముఖ్య అతిథులు గా హాజరైన వనపర్తి మాజీ కౌన్సిలర్ డి సి సి ప్రధాన కార్యదర్శి పెబ్బేరు మున్సిపల్ మండల ఇంచార్జి పీ బ్రహ్మంచారి నాయకులకు దశ దిశ నిర్దేశం చేసారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతనికి కృషి చేసే వారికి పార్టీ పదవులు వస్తయని పదవులు అలంకార ప్రయంగా కాకుండా మల్లి కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తీసుకువచ్చే దిశగా కృషి చేయాలనీ డి సి సి అధ్యక్షులు శివసేన రెడ్డి ఎం ఎల్ ఎ మేఘారెడ్డి ప్లానింగ్ బోర్డు ఉపధ్యక్షులు జి చిన్నారెడ్డి తో సంప్రదించి మున్సిపాలిటీ కమిటీని పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని అన్నారు ఈ సమావేశం లో డి సి సి ఉపధ్యక్షులు సాయి చరణ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్ కౌన్సిలర్ లు శివసాయి తాటికొండ కృష్ణ డి సి సి సెక్రటరీ వెంకటేష్ సాగర్ జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ డైరెక్టర్ రామన్ గౌడ్ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి రాములు యాదవ్ రాంచంద్ర రెడ్డి షకీల్ సత్యాన్నారాయణ రాధాకృష్ణ మాజీ డైరెక్ట్ రాములు వినయ్ రజక నరసింహ జహంగీర్ యూత్ కాంగ్రెస్ శివ కురుమూర్తి రాజు దాసరి రాములు రంగం నరసింహ ఉత్తం రాజా గౌడ్ వెంకట్ రాములు యాదవ్ శ్రీ రాములు మహేష్ టైలర్ రాజగౌడ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం అందజేత

**టీ మీడియా ,మార్చి 28, పెబ్బేరు:**



శనివారం పెబ్బేరు పుర పట్టణంలో స్వయంభూ గా వెలిసినటువంటి మిట్ట భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు నూతనంగా నిర్మాణం చేపడుతున్న నవగ్రహ మండపము దేవాలయ ప్రాంగణం విస్తరణ కామన్ హాల్ నిర్మాణం కొరకు పెబ్బేరు పుర పట్టణానికి చెందిన కీ శే సంబు జయరాములు ధర్మపత్ని చిట్టెమ్మ కుమారుడు కిరణ్ కుమార్ ధర్మపత్ని చరిత వీరి కుమార్తె భవ్య ల కుటుంబ సభ్యులు ఇరవై వేల నూట పదహారు రూపాయలు మిట్ట భక్తాంజనేయ దేవాలయ కమిటీకి విరాళంగా అందచేయడం జరిగింది ఈ విరాళమును ఆలయంలో జరిగే అభివృద్ధికార్యక్రమాలకు వినియోగించవలసిందిగా కోరడం జరిగింది ఆలయ అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని విరాళం అందించినందుకు వారికి వారి కుటుంబ సభ్యులకు మిట్ట భక్తాంజనేయ స్వామి వారి అనుగ్రహ ఆశీర్వాదాలు ఉండాలని మిట్ట భక్తాంజనేయా సేవ సమితి తరుపున స్వామి వారిని కోరుకుంటూ వారికి మిట్ట భక్తాంజనేయా సేవ సమితి తరుపున ప్రత్యేక హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారి ఆర్.శ్వేత

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ ఎస్సీ కళాశాల బాలుర వసతి గృహం (బి) ను శనివారం సాయంత్రం వనపర్తి జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారి ఆర్. శ్వేత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని ఎస్సీ అభివృద్ధి శాఖ తరుపున అధికారులు తరచుగా ప్రభుత్వ వసతి గృహాలను (హాస్టళ్లు) సందర్శించి మౌలిక సదుపాయాలు, ఆహార నాణ్యత, పారిశుధ్యం విద్యార్థుల భద్రతను తనిఖీ చేస్తారు. నివేదికల ప్రకారం, సదుపాయాల కల్పన, మరమ్మతులు, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కిచెన్, స్టోర్ రూమ్, గదులు, బాత్రూమ్‌లను పరిశీలించి, మెనూ సరిగ్గా అమలు అవుతుందో లేదో తనిఖీ చేశారు. మంచినీరు, విద్యుత్, పారిశుధ్యం, మరమ్మత్తు పనులపై ప్రత్యేక దృష్టి సారించారు.ఈ తనిఖీల ద్వారా వసతి గృహాలలో పర్యవేక్షణ లోపాలను సరిదిద్ది, నాణ్యమైన విద్య, వసతి కల్పించడం లక్ష్యంగా జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ సహాయక అధికారి ఆర్. శ్వేత పెట్టుకున్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న పీజీ, డిగ్రీ డిప్లొమా విద్యార్థులతో మాట్లాడి వారికి పలు సూచనలు చేసి, క్రమశిక్షణతో చదువులో ముందుకు సాగాలని సూచించారు. ఈ తనిఖీ సమయంలో వసతి గృహ సంక్షేమ అధికారి పసుల సత్యనారాయణ యాదవ్, వసతి గృహ సిబ్బంది లక్ష్మీ, రజనీకాంత్, ఎల్లయ్య, నాగమ్మ, శ్రీనివాస్, సుజాత తదితరులు హాజరయ్యారు.



## కారులో మంటలు.. పూర్తిగా దగ్ధం

**టీ మీడియా, మార్చి 28, యాదాద్రి భువనగిరి :**

జిల్లా బీబీనగర్ మండలం పరిధిలో జైన్ కంపెనీ సమీపంలో కేపాల్ వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమైంది. ఈ కారు వరంగల్ నుంచి హైదరాబాద్ వైపు ప్రయాణిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది.కారు ఇంజిన్ నుంచి మంటలు రావడాన్ని గమనించిన కారు యజమాని అప్రమత్తమై వాహనం ఆపి, అందులో నుంచి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. ఇది గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. కానీ మంటలు వేగంగా వ్యాపించడంతో కారు మాత్రం పూర్తిగా దగ్ధమైంది.



## మాదిగ ప్రజా ప్రతినిధులకు సన్మానం

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**

మాదిగల ఐక్య వేదిక వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాదిగ కులానికి చెందిన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమం దాచ సులోచన కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ కదిరే కృష్ణ, డాక్టర్ మోత్కుపల్లి నర్సిములు మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ డా. ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అడిషనల్ డీజీపీ వి ఆర్ ఎస్ గువ్వల బాలరాజు మాజీ శాసనసభ్యులు అచ్చంపేట ముఖ్య అతిథులుగా కార్యక్రమంకు హాజరు అయి ప్రసంగించారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న మాదిగ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, కౌన్సిలర్‌లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రజలకు సేవ చేస్తున్న ప్రజా ప్రతినిధులను గౌరవించడం సమాజానికి గౌరవాన్ని తీసుకువస్తుందని నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, సామాజిక కార్యకర్తలు, మాదిగల ఐక్య వేదిక సభ్యులు పెద్దింటి వెంకటేష్, గంధం పరంజ్యోతి, మంద రాములు,మీసాల రాము, చిట్యాల తిరుపతి, వద్దేమాన్ రవి, దారపోగు నాగరాజు, రాజనగరం రాజేష్, గంధం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## భూమి పూజ చేసిన కౌన్సిలర్

**టీ మీడియా ,మార్చి 28 ,ఆత్మకూరు:**

ప్రధాన్ మంత్రి కిసాన్ ఊర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ యోజన పీఎం - కుసుమ యోజన ద్వారా ఆత్మకూర్ మండలానికి మంజూరి అయిన సోలార్ ప్రాజెక్టు కు ఆత్మకూర్ మున్సిపల్ 6వ వార్డ్ కౌన్సిలర్ పుల్లరి భరత్ భూమిపూజా చేశారు. ఈ కార్యక్రమం లో మహిళా సమాఖ్య ఏపీఎం, సి సి సి , ఓబి లు పాల్గొన్నారు.

# ఇప్ప పువ్వు జ్యూస్ తాగితే నూరేళ్లు పక్కా

- తెలంగాణ వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు







**టి మీడియా, మార్చి 28, ఆదిలాబాద్:**

అడవి బిడ్డలకు ఆయువు నిచ్చే చెట్టు. కరువు కాటకాల నుండి కాపాడిన చెట్టు. పుట్టుక నుండి చావు వరకు బతుకుతో బంధం అల్లుకున్న చెట్టు. అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు, అడవి బిడ్డలకు వరప్రదాయినిగా కొనసాగుతున్న చెట్టు. అదే ఇప్ప చెట్టు.. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. ఆ చెట్టు ప్రసాదించే ఇప్ప పండ్లతో ఇప్ప సారా తయారీ చేస్తే ఆదాయానికి ఆదాయం ఆరోగ్యానికి ఆరోగ్యం అంటూ అసెంబ్లీ సాక్షిగా చర్చ తెర పైకి రావడ తో రాష్ట్రమంతా ఇప్ప పేరు మోరుమోగిపోతోంది. ఇంతకీ ఇప్ప పువ్వు కున్న ప్రత్యేకత ఏంటీ.. ఇప్ప పువ్వు నుండి ఏమేమి తయారు చేస్తారు. ఆదివాసీల కల్పతరువుగా ఇప్ప ఎందుకు కొనసాగుతుందో తెలియాలంటే అడవుల జిల్లా ఆదిలాబాద్‌కు వెళ్లాల్సిందే.

2018లో ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'నేటివ్ బ్రూస్' డైరెక్టర్ సుసాన్ దయాస్ ఇప్పపూలతో మద్యం తయారీ యూనిట్ లభించింది. విదేశాల్లో ప్రముఖంగా వినిపించే టకీలా, సేక్, పిస్కో అంతర్జాతీయంగా ఆదరణ పొందాయి. తాజాగా మన తెలంగాణ కూడా ఇప్పసారాకూ అలాంటి బ్రాండ్ తీసుకురావాలన్న నినాదం బలంగానే వినిపిస్తోంది. చూడాలి మరీ శతబ్దాల క్రితమే దక్కన్ నేలపై ఓ వెలుగు వెలిగిన ఇప్ప సారా మళ్లీ ఈ కాలం మద్యం ప్రియుల జివ్వ రుచిని తీరుస్తుందో లేదో చూడాలి. ఇప్ప సారా స్వచ్ఛంగా కాస్తే మాత్రం రారాజై వెలుగొందండం ఖాయం అంటోంది ఆదివాసీ సమాజం. 2018 లో ముంబయి కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'నేటివ్ బ్రూస్' డైరెక్టర్ సుసాన్ దయాస్ ఇప్పపూలతో మద్యం తయారీ యూనిట్ లభించింది. విదేశాల్లో ప్రముఖంగా వినిపించే టకీలా, సేక్, పిస్కో అంతర్జాతీయంగా ఆదరణ పొందాయి. తాజాగా మన తెలంగాణ కూడా ఇప్పసారాకూ అలాంటి బ్రాండ్ తీసుకురావాలన్న నినాదం బలంగానే వినిపిస్తోంది. చూడాలి మరీ శతబ్దాల క్రితమే దక్కన్ నేలపై ఓ వెలుగు వెలిగిన ఇప్ప సారా మళ్లీ ఈ కాలం మద్యం ప్రియుల జివ్వ రుచిని తీరుస్తుందో లేదో చూడాలి. ఇప్ప సారా స్వచ్ఛంగా కాస్తే మాత్రం రారాజై వెలుగొందండం ఖాయం అంటోంది ఆదివాసీ సమాజం.ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో తయారవుతున్న ఇప్పపూల లడ్డూలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. తాజాగా మన్ కీ బాత్ లోను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్ప పువ్వుల లడ్డూల గొప్ప తనాన్ని ప్రస్తావించారు కూడా. ఈ లడ్డూలు తినడం వల్ల రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుందని చెపుతున్నారు ఆదివాసీలు. ఇప్ప చెట్టు ఆకుల నుంచి తీసిన సహజ రంగుని పట్టు పరిశ్రమలో ఉపయోగిస్తామని.. ఇప్ప గింజల నుంచి నూనె తీసి కీళ్ల నొప్పులు, చర్మ రోగాలకు మర్దనా చేస్తే బాగా పని చేస్తుందని ఆదివాసీ పెద్దలు చెపుతున్నారు. నూనె తీయగా మిగిలిన గింజల పిప్పిని మొక్కలకు ఎరువుగా వాడతారు. ఇప్ప నూనెని ఆలుగడ్డ, వేరు శనగ పంటలలో కాండం కుళ్లు తెగుళ్లను నివారించడానికి ఉపయోగిస్తారు. ఇక సారా విషయానికి వస్తే 2021లో మధ్యప్రదేశ్ ఇప్పసారాను వారసత్వ మద్యంగా ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్థానిక గిరిజన తెగలు ఇప్ప పూలు సేకరించొచ్చు, నిల్వ చేసుకోవచ్చంటూ పాత చట్టాలలో మార్పులు తెచ్చింది. ఇదే ఏడాదిలోనే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ సంస్థ 'అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ దేవలప్మెంట్ అథారిటీ' గిరిజనులు సేకరించి ఎండబెట్టిన ఇప్ప పూలను ఫ్రాన్స్‌కు ఎగుమతి చేసింది. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరులో తయారవుతున్న ఇప్పపూల లడ్డూలు దేశవ్యాప్తంగా ప్రాచుర్యం పొందాయి. తాజాగా మన్ కీ బాత్ లోను దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఇప్ప పువ్వుల లడ్డూల గొప్ప తనాన్ని ప్రస్తావించారు కూడా. ఈ లడ్డూలు తినడం వల్ల రక్తహీనత, నీరసం, మోకాళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలుగుతుందని చెపుతున్నారు ఆదివాసీలు. ఇప్ప చెట్టు ఆకుల నుంచి తీసిన సహజ రంగుని పట్టు పరిశ్రమలో ఉపయోగిస్తామని.. ఇప్ప గింజల నుంచి నూనె తీసి కీళ్ల నొప్పులు, చర్మ రోగాలకు మర్దనా చేస్తే బాగా పని చేస్తుందని ఆదివాసీ పెద్దలు చెపుతున్నారు. నూనె తీయగా మిగిలిన గింజల పిప్పిని మొక్కలకు ఎరువుగా వాడతారు. ఇప్ప నూనెని ఆలుగడ్డ, వేరు శనగ పంటలలో కాండం కుళ్లు తెగుళ్లను నివారించడానికి ఉపయోగిస్తారు. ఇక సారా విషయానికి వస్తే 2021లో మధ్యప్రదేశ్ ఇప్పసారాను వారసత్వ మద్యంగా ప్రకటించింది. మహారాష్ట్ర ప్రభుత్వం స్థానిక గిరిజన తెగలు ఇప్ప పూలు సేకరించొచ్చు, నిల్వ చేసుకోవచ్చంటూ పాత చట్టాలలో మార్పులు తెచ్చింది. ఇదే ఏడాదిలోనే ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ సంస్థ 'అగ్రికల్చరల్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్‌పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ' గిరిజనులు సేకరించి ఎండబెట్టిన ఇప్ప పూలను ఫ్రాన్స్‌కు ఎగుమతి చేసింది.

నిల్వ ఉంచుకుని వర్షాకాలంలో

ఎండ కాలంలో ఆరోగ్య ప్రదాతగా నిలిచే ఇప్ప పువ్వును నిల్వ ఉంచుకుని వర్షాకాలంలో చిక్కుడు గింజలు, అలసందలతో కలిపి ఉడికించి అంబలి కాస్తామని చెపుతున్నారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు వేకువ జామునే సమీప అటవీ క్షేత్రంలోకి వెళ్లి చెట్టు నుంచి రాలిన ఇప్పపూలను బుట్టల్లో సేకరించడం.. వాటిని ప్రత్యేక పద్ధతిలో వారం రోజుల పాటు ఎండబెట్టిన తర్వాత గిరిజన సహకార సంస్థ(జీసీసీ)లో విక్రయించడంతో జీవనం సాగిస్తారు అడవి బిడ్డలు. శ్రీరామ నవమి నాడు భద్రాద్రి రామయ్యకు ఇప్పపూలను నివేదించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ ఉంది. ఆదివాసీ పండుగలు, పెళ్లిలు, పేరంటాలు సంబురాలు, సంస్కృతి సంప్రదాయాల్లో ఇప్ప సారా తాగడం ఆచారం. ఎండ కాలంలో ఆరోగ్య ప్రదాతగా నిలిచే ఇప్ప పువ్వును నిల్వ ఉంచుకుని వర్షాకాలంలో చిక్కుడు గింజలు, అలసందలతో కలిపి ఉడికించి అంబలి కాస్తామని చెపుతున్నారు. వేసవి కాలం వచ్చిందంటే చాలు వేకువ జామునే సమీప అటవీ క్షేత్రంలోకి వెళ్లి చెట్టు నుంచి రాలిన ఇప్పపూలను బుట్టల్లో సేకరించడం.. వాటిని ప్రత్యేక పద్ధతిలో వారం రోజుల పాటు ఎండబెట్టిన తర్వాత గిరిజన సహకార సంస్థ(జీసీసీ)లో విక్రయించడంతో జీవనం సాగిస్తారు అడవి బిడ్డలు. శ్రీరామ నవమి నాడు భద్రాద్రి రామయ్యకు ఇప్పపూలను నివేదించే సంప్రదాయం తరతరాలుగా కొనసాగుతూ ఉంది. ఆదివాసీ పండుగలు, పెళ్లిలు, పేరంటాలు సంబురాలు, సంస్కృతి సంప్రదాయాల్లో ఇప్ప సారా తాగడం ఆచారం.ఆదివాసి జీవనంలో ఈ ఇప్పపువ్వు సారా అతి ప్రాచీనమైనది, ప్రధానమైనది, అతి పవిత్రమైనది కూడ. ఈ సారాని సేవించడం ద్వారా రోగనిరోధకశక్తి మెరుగు పడుతుందని ఆదివాసీల నమ్మకం. అందుకే దీనిని స్త్రీ, పురుషులు, చిన్నపిల్లలనే తేడా లేకుండా మేమంతా సేవిస్తామంటున్నారు ఆదివాసీలు. పండుగలు, ఇలవేల్పు జాతరలు, పెళ్లిళ్లు, దశ దిన కార్యాలు ఇలా చావైనా బ్రతుకైనా.. మంచి అయినా చెడు అయినా ఉమ్మడిగానే జరుపుకుంటామని.. ఇప్ప సారాను అంతా కలిసే సేవిస్తామంటున్నారు. ఇప్పపువ్వులను కుండలో 9 రోజులు నానబెట్టి కుండపై చిన్న కుండ పెట్టి ఆవిరి ద్వారా సార తీస్తామని చెపుతున్నారు. ఒక్క ఇప్ప పువ్వులేమిటి ఇప్ప చెట్టు ఆకులు, కాయలు, పువ్వులు, బెరడు అన్నీ మాకు పంచ ప్రాణాలే అని.. మమ్మల్ని కాపాడుకుంటున్న దైవం ఈ ఇప్ప చెట్టు అని చెపుతున్నారు ఆదివాసీలు. అందుకే మేము నివాసముండే అటవీ ప్రాంత సమీపాల్లో చుట్టూ ఇప్పచెట్లు ఉండేలా చూసుకుని వసతి ఏర్పాటు చేసుకుంటామని చెపుతున్నారు. నిపుణులు సైతం ఎండ బెట్టిన ఇప్ప పూలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజలవణాలు, పీచు పదార్థాలు, క్యాల్సియం, పాస్ఫరస్, కెరోటిన్, విటమిన్ సి, సక్లోజ్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెపుతున్నారు. తెలంగాణా ప్రభుత్వం ప్రోత్సహాకాలు అందిస్తే స్వచ్ఛమైన ఇప్ప సారాను తయారు చేస్తాం అంటున్నారు. సారానే కాదు ఇప్పపూలతో నాన్ ఆల్కహాలిక్ బేవరేజెస్, మిక్సిడ్ ఫ్రూట్ జామ్, జెల్లీ వంటి ప్రాచుర్యం ఉన్న ఆహార పదార్థాలను తయారు చేస్తామంటున్నారు ఆదివాసీ ఆహారం అందిస్తున్న జాజుభాయి. ఆదివాసి జీవనంలో ఈ ఇప్పపువ్వు సారా అతి ప్రాచీనమైనది, ప్రధానమైనది, అతి పవిత్రమైనది కూడ. ఈ సారాని సేవించడం ద్వారా రోగనిరోధకశక్తి మెరుగు పడుతుందని ఆదివాసీల నమ్మకం. అందుకే దీనిని స్త్రీ, పురుషులు, చిన్నపిల్లలనే తేడా లేకుండా మేమంతా సేవిస్తామంటున్నారు ఆదివాసీలు. పండుగలు, ఇలవేల్పు జాతరలు, పెళ్లిళ్లు, దశ దిన కార్యాలు ఇలా చావైనా బ్రతుకైనా.. మంచి అయినా చెడు అయినా ఉమ్మడిగానే జరుపుకుంటామని.. ఇప్ప సారాను అంతా కలిసే సేవిస్తామంటున్నారు. ఇప్పపువ్వులను కుండలో 9 రోజులు నానబెట్టి కుండపై చిన్న కుండ పెట్టి ఆవిరి ద్వారా సార తీస్తామని చెపుతున్నారు. ఒక్క ఇప్ప పువ్వులేమిటి ఇప్ప చెట్టు ఆకులు, కాయలు, పువ్వులు, బెరడు అన్నీ మాకు పంచ ప్రాణాలే అని.. మమ్మల్ని కాపాడుకుంటున్న దైవం ఈ ఇప్ప చెట్టు అని చెపుతున్నారు ఆదివాసీలు. అందుకే మేము నివాసముండే అటవీ ప్రాంత సమీపాల్లో చుట్టూ ఇప్పచెట్లు ఉండేలా చూసుకుని వసతి ఏర్పాటు చేసుకుంటామని చెపుతున్నారు. నిపుణులు సైతం ఎండ బెట్టిన ఇప్ప పూలలో మాంసకృత్తులు, పిండి పదార్థాలు, ఖనిజలవణాలు, పీచు పదార్థాలు, క్యాల్సియం, పాస్ఫరస్, కెరోటిన్, విటమిన్ సి, సక్లోజ్, వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయని చెపుతున్నారు. తెలంగాణా ప్రభుత్వం ప్రోత్సహాకాలు అందిస్తే స్వచ్ఛమైన ఇప్ప సారాను తయారు చేస్తాం అంటున్నారు. సారానే కాదు ఇప్పపూలతో నాన్ ఆల్కహాలిక్ బేవరేజెస్, మిక్సిడ్ ఫ్రూట్ జామ్, జెల్లీ వంటి ప్రాచుర్యం ఉన్న ఆహార పదార్థాలను తయారు చేస్తామంటున్నారు ఆదివాసీ ఆహారం అందిస్తున్న జాజుభాయి.ఒక ఇప్ప పువ్వే కాదు ఇప్ప చెట్టు వేరు నుండి చిట్ట చివరి కొమ్మ వరకు అంతా ఔషదాల బాండగారమే. ఇక అసలు చర్చలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇప్ప సారాను మళ్లీ తీసుకురావాలన్న చర్చ అసెంబ్లీ సాక్షిగా తెర పైకి వచ్చింది. ఈ ఇప్ప పూలతో చేసిన సారాను తాగితే వందేళ్ళ గ్యారంటీ అంటూ జడ్చర్ల ఎమ్మెల్యే మాట్లాడటం హాట్ టాపిక్ గా మారింది. అయితే ఆ ఎమ్మెల్యే చెప్పింది నిజమే మా తాతల కాలం నుండి ఇప్పటికి ఇప్ప సారా తాగుతున్నాం.. పుట్టుక నుండి చావు వరకు మంచికి చెడుకు ఇప్ప సారా ఉండాల్సిందే అంటున్నారు ఆదివాసీలు. తరతరాలుగా పాటిస్తున్న సంప్రదాయం అంటున్నారు. ఎండిన ఇప్ప పూల నుండి సారా ను తయారు చేస్తామని.. ఇప్ప పూలను రోజు వారి ఆహారంగా కూడా తీసుకుంటామని చెపుతున్నారు. సారా తయారీలో ఒకటన్ను ఇప్పపూల నుండి 405 లీటర్ల సారా తయారవుతుందని చెప్తున్నారు ఆదివాసి బిడ్డలు.ఒక ఇప్ప పువ్వే కాదు ఇప్ప చెట్టు వేరు నుండి చిట్ట చివరి కొమ్మ వరకు అంతా ఔషదాల బాండగారమే. ఇక అసలు చర్చలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఇప్ప సారాను మళ్లీ తీసుకురావాలన్న చర్చ అసెంబ్లీ సాక్షిగా తెర పైకి వచ్చింది. ఈ ఇప్ప పూలతో చేసిన సారాను తాగితే వందేళ్ళ గ్యారంటీ అంటూ జడ్చర్ల ఎమ్మెల్యే మాట్లాడటం హాట్ టాపిక్ గా మారింది. అయితే ఆ ఎమ్మెల్యే చెప్పింది నిజమే మా తాతల కాలం నుండి ఇప్పటికి ఇప్ప సారా తాగుతున్నాం.. పుట్టుక నుండి చావు వరకు మంచికి చెడుకు ఇప్ప సారా ఉండాల్సిందే అంటున్నారు ఆదివాసీలు. తరతరాలుగా పాటిస్తున్న సంప్రదాయం అంటున్నారు. ఎండిన ఇప్ప పూల నుండి సారా ను తయారు చేస్తామని.. ఇప్ప పూలను రోజు వారి ఆహారంగా కూడా తీసుకుంటామని చెపుతున్నారు. సారా తయారీలో ఒకటన్ను ఇప్పపూల నుండి 405 లీటర్ల సారా తయారవుతుందని చెప్పున్నారు ఆదివాసి బిడ్డలు.ఇప్ప పూలతో ఆదివాసీ గిరిజనులు వివిధ రకాల రుచికరమైన నిల్వ ఉండే ఆహారపదార్థాలను తయారు చేసుకుని ఏడాది పొడవునా ఆహారంగా తీసుకుంటారు. ఇప్ప కుడుములు, ఇప్ప జొన్న రొట్టె, ఇప్ప పూల గోంగూర, ఇప్ప పూల మసాల, ఇప్ప సత్తు పిండి, ఇప్ప లడ్డూలు, ఇప్ప జంతికలు, ఇప్ప లడ్డూలు, ఇప్ప మురుకులు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్కటేమింటి గిరిజనులకు సర్వం ఇప్ప పువ్వే. ఈ పూలతో చేసే వంటల రుచి ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ కావాలంటూ వెంటపడటం పక్కా. అంత పసందుగా ఉంటాయి. ఇక ఇప్ప విత్తనాల నుండి తీసిన నూనెను సబ్బులు, కొవ్వొత్తుల తయారీకి వినియోగించటంతో పాటు కీళ్ళనొప్పులు, చర్మరక్షణ కు కూడా వినియోగిస్తున్నారు ఆదివాసీలు. అందుకే అడవి బిడ్డలకు కల్ప తరువు ఈ ఇప్ప చెట్టు.అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు ఇప్పచెట్టు వారి పాలిట వరంగా చెప్పాలి. వారి జీవన సంస్కృతిలో ఈ చెట్టు ఓ భాగమై పోయింది. కొండ ప్రాంతాల్లో విరివిగా పెరిగే ఈ చెట్లు అడవి బిడ్డలకు ఆదరవుగా మారాయి. ఇప్ప చెట్టును నమ్ముకుని పువ్వులు అమ్ముకుంటూ గిరిజన కుటుంబాలు కాలం వెళ్ళదీస్తున్నాయి. వందల సంవత్సరాల కాలం నుండి ఇప్ప చెట్టు గిరిజనుల పాలిట కల్పవల్లిగా మారింది. రాజ్ గోండ్, కొలాం, ప్రధాన్, చెంచు, లంబాడా తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం ఆనవాయితీగా ఆచరిస్తున్నారు. ఆదివాసీల జీవన సంస్కృతిలో ఇప్ప చెట్టు ఓ భాగం. ఆదిమ జాతి పుట్టుక నుండి తరతరాలుగా వారిని కాపాడుతూ వస్తోంది ఈ ఇప్ప చెట్టు. రాజ్ గోండ్, మెస్రం, కోయ, కొలాం, ప్రధాన్, నాయక్ పోడ్ తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం శతాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తోంది. ఒక్కో ఇప్ప చెట్టు 20 నుండి 25 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. ఏడాదికి ఒక్కో ఇప్ప చెట్టు 80 కేజీల కు పైగా ఇప్ప విత్తనాలను దిగుబడి గా ఇస్తుంది. అదే పూలైతే 150 కిలోల వరకు ఒక్కో చెట్టు నుండి అందిస్తుంది. ఈ ఇప్పపూల సువాసన అడవంతా అల్లుకుని మత్తుగా గమ్మత్తుగా రారామ్మని ఆహ్వానిస్తుంది. వీటి పండ్లు కోలాకారంగా లేత ఆకు పచ్చ రంగులో మెరుస్తూ ఉంటాయి. లేత పసుపు వర్ణం కలిగిన విత్తనాలు తెల్లటి గుజ్జును కలిగి ఉంటాయి. ఒక్కొక్క పండులో రెండు నుండి నాలుగు వరకు విత్తనాలుంటాయి. వేసవి మొదలైందంటే చాలు ఈ విత్తనాలు దర్శనమిస్తాయి.అడవి తల్లినే నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఆదివాసి గిరిజనులకు ఇప్పచెట్టు వారి పాలిట వరంగా చెప్పాలి. వారి జీవన సంస్కృతిలో ఈ చెట్టు ఓ భాగమై పోయింది. కొండ ప్రాంతాల్లో విరివిగా పెరిగే ఈ చెట్లు అడవి బిడ్డలకు ఆదరవుగా మారాయి. ఇప్ప చెట్టును నమ్ముకుని పువ్వులు అమ్ముకుంటూ గిరిజన కుటుంబాలు కాలం వెళ్ళదీస్తున్నాయి. వందల సంవత్సరాల కాలం నుండి ఇప్ప చెట్టు గిరిజనుల పాలిట కల్పవల్లిగా మారింది. రాజ్ గోండ్, కొలాం, ప్రధాన్, చెంచు, లంబాడా తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం ఆనవాయితీగా ఆచరిస్తున్నారు. ఆదివాసీల జీవన సంస్కృతిలో ఇప్ప చెట్టు ఓ భాగం. ఆదిమ జాతి పుట్టుక నుండి తరతరాలుగా వారిని కాపాడుతూ వస్తోంది ఈ ఇప్ప చెట్టు. రాజ్ గోండ్, మెస్రం, కోయ, కొలాం, ప్రధాన్, నాయక్ పోడ్ తెగలవారు తాము జరుపుకునే పండుగల సంబరాలకు ఇప్ప పువ్వు నైవేద్యాలను దేవుళ్ళకు పలహారంగా అందించటం శతాబ్దాల నుండి ఆనవాయితీగా వస్తోంది. ఒక్కో ఇప్ప చెట్టు 20 నుండి 25 అడుగుల ఎత్తుకు పెరుగుతుంది. ఏడాదికి ఒక్కో ఇప్ప చెట్టు 80 కేజీల కు పైగా ఇప్ప విత్తనాలను దిగుబడి గా ఇస్తుంది. అదే పూలైతే 150 కిలోల వరకు ఒక్కో చెట్టు నుండి అందిస్తుంది. ఈ ఇప్పపూల సువాసన అడవంతా అల్లుకుని మత్తుగా గమ్మత్తుగా రారామ్మని ఆహ్వానిస్తుంది. వీటి పండ్లు కోలాకారంగా లేత ఆకు పచ్చ రంగులో మెరుస్తూ ఉంటాయి. లేత పసుపు వర్ణం కలిగిన విత్తనాలు తెల్లటి గుజ్జును కలిగి ఉంటాయి. ఒక్కొక్క పండులో రెండు నుండి నాలుగు వరకు విత్తనాలుంటాయి. వేసవి మొదలైందంటే చాలు ఈ విత్తనాలు దర్శనమిస్తాయి.

## ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం



**టీ మీడియా, మార్చి 28, టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పి హెచ్ సి లో ఈ నెల 30వ తేదీన సోమవారం ఉదయం 9:00 గంటలకు భారీ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.శిబిరంలోని ముఖ్య నిపుణులైన వైద్యులు ఈ శిబిరంలో మొత్తం ఆరుగురు నిపుణులైన వైద్యులు పాల్గొని రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అందుబాటులో ఉండే విభాగాలు: గైనకాలజిస్ట్ స్త్రీల వ్యాధుల నిపుణులు పీడియాట్రీషియన్ పిల్లల వైద్యులు జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిషియన్ కీళ్ల వ్యాధుల నిపుణులు ఆప్తమాలజిస్ట్ కంటి వైద్యులు డెంటల్ సర్జన్ దంత వైద్యులుఈ శిబిరంలో అందుబాటులో ఉంటారు.చికిత్స రోగులకు సంప్రదింపులతో పాటు అవసరమైన చికిత్స సేవలను కూడా అందిస్తారు.టెక్మల్ మండలంలోని అన్ని గ్రామాలు మరియు తండాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ప్రజలను చైతన్యపరిచి ఈ శిబిరాన్ని విజయవంతం చేయాలని టేక్మాల్ మండల సర్పంచ్ తిమ్మిగారి సుధాకర్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పరీక్షా కేంద్రా తనిఖీ చేసిన సిఐ

**టి మీడియా,మార్చి 28,వెల్గాటూర్:**





మండలంలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ధర్మపురి సిఐ ఎ. రాంనర్సింహరెడ్డి శనివారం ఆకస్మిక తనిఖీ చేసారు. కుమ్మరిపల్లి గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ a జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని ఆయన నిశితంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ.. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన కనీససౌకర్యాలు, నిర్వహణ తీరు భద్రతా ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం భద్రతా సిబ్బందితో మాట్లాడుతూ.. పరీక్షల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం పరీక్షలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై పి. ఉదయ్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రక్తదాన శిబిరం విజయవంతం

**టీ మీడియా ,మార్చ్ 28 ,ఆత్మకూర్:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలోని స్థానిక సరళ దేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణంలో దేశాయి సరళాదేవి 25వ వర్ధంతి సందర్భంగా దేశాయి పద్మజా రెడ్డి ఆధ్వర్యంలో పంజాగుట్ట మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 58 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఒక రక్తపు బొట్టు ఒక ప్రాణానికి జీవనాధారం అని హైకోర్టు మాజీ అడ్వకేట్ జనరల్ దేశాయి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కబడి అసోసియేషన్ జిల్లా చైర్మన్ దేశాయి పద్మజా రెడ్డి, గ్రామ పెద్దలు గోవర్ధన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ రంగారెడ్డి, ఉపసర్పంచ్ అశోక్, గ్రామ పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్

- 'తొలి ముద్ద'ను ప్రారంభించిన సీఎం





**టీ మీడియా ,మార్చి 28 , హైదరాబాద్ సిటీబ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలోని అంగన్?వాడీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ 'తొలి ముద్ద'ను ప్రభుత్వం ప్రారంభించింది. అసెంబ్లీ కమిటీ హాల్?లో ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పథకానికి శ్రీకారం చుట్టారు. ఈ స్కీమ్?లో భాగంగా అంగన్?వాడీ చిన్నారులకు రెడీ టూ కుక్ ఫుడ్ (ఉప్మా, కిచిడీ మిక్స్)ను బ్రేక్ ఫాస్ట్?గా ప్రభుత్వం అందించనుంది. ఈ కార్యక్రమంలో అంగన్?వాడీ వర్కర్స్?కు మొబైల్ ఫోన్?లను రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ సీతా దయాకర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదు**

ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం, ఈ పథకం ప్రారంభోత్సవానికి ఒక మంచి నేపథ్యం ఉందని గుర్తు చేశారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని ఎడ్యుకేషన్, ఇరిగేషన్?కు ప్రాధాన్యత ఇచ్చారని, దేశంలో ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ ఉందని, కానీ న్యూట్రిషన్ ఫుడ్ అందడం లేదని తెలిపారు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోందని అన్నారు. ఇప్పుడు బ్రేక్ ఫాస్ట్? పథకాన్ని కూడా ప్రారంభించామని పేర్కొన్నారు.

**ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తాం**

ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా, అమలు చేయాల్సింది అంగన్?వాడీ టీచర్లు మాత్రమేనని, అందుకే ప్రభుత్వం వారిపై గురుతర బాధ్యత పెట్టిందని స్పష్టం చేశారు. అంగన్?వాడీ చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకుని, వారికి పౌష్టికాహారం అందించాలని కోరారు. అంగన్?వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోందన్న ఆయన, ఆ శాఖ సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నామని, ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా వారి సమస్యలనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు : ఈ క్రమంలోనే అంగన్?వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదని, సొంత భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సీఎం స్పష్టం చేశారు. ఆరేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం అందితేనే వారిలో మానసిక ఎదుగుదల ఉంటుందని, పౌష్టికాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని తెలిపారు. భవిష్యత్?లో అవే అనారోగ్య సమస్యలకు దారి తీస్తున్నాయని అన్నారు. అలాంటి పరిస్థితులు రాకుండా ఉండేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి పథకాలను ప్రవేశపెట్టిందని వివరించారు.



## సంక్షేమం కోసం కట్టుబడిన ప్రభుత్వం

- డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**టీ మీడియా, మార్చి 28, వనపర్తి బ్యూరో :**

ప్రవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన సీఎం సహాయనిధి, సీఎంఆర్ఎఫ్ 168చెక్కులను 38,99,500 /-రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసిన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క క్రమశిక్షణతో ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి పేద ప్రజలకు కావాల్సిన సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా ఏఐసిసి ఉపాధ్యక్షులు నాగార్జున, అడ్వకేట్ బాబా, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.పెంటన్న యాదవ్, సురేష్ , ఇర్ఫాన్ , శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి,మెంటే పల్లె సర్పంచ్ రాములు,జానకమ్మ, కొండన్న,ఎంట్ల రవి,అబ్దుల్లా, హరి బాబు రెడ్డి, పాండురవ్ , గట్టు మన్యం,మన్యం యాదవ్,గోవింద్ ,రాములు, మనగిల్ల బాల్ రాజు, పాతపల్లె చంద్రశేఖర్ , నందిమల్ల రామ్ , ద్వారాపోగు విజయ్, శ్రీనివాసులు, రమేష్, నందిమల్ల సందీప్ ,గోవర్ధన్, రాఘవేందర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,బాల్రాజ్ , ఇమ్రాన్ ,శ్రీనివాస్ రెడ్డి, చెన్నయ్య, గట్టు రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడులో డీఎంకే 164, కాంగ్రెస్ 28 స్థానాల్లో పోటీ

(మొదటిపేజీ తరువాయి..)

నుంచి మారి, కోయంబత్తూరు సౌత్? నుంచి బరిలోకి దిగుతున్నారు. కాగా, సిట్టింగ్ మంత్రులైన కేఎన్? నెహ్రూ-మధురై సెంట్రల్?, తిరుచి వెస్ట్ నుంచి మళ్లీ ఎన్నిక కావాలని కోరుకుంటున్నారు. మంత్రి టీఆర్?బీ రాజా మళ్లీ మన్నార్గుడి నియోజకవర్గంలోనే తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని నిర్ణయించుకున్నారు. మరో మంత్రి ఐ పెరియస్వామికి దిండిగల్?, మంత్రి అన్బిల్ మహేశ్? పొయ్యమొళికి తిరువెరుంబార్?, గీతా జీవన్?కు తూత్తుకిడి సీట్లు కేటాయించారు. ఇవన్నీ డీఎంకేకు అత్యంత కీలకమైన స్థానాలు.
ఇక వేలచ్చేరి, ఈరోడ్ నియోజకవర్గాలు మళ్లీ కాంగ్రెస్ కోటాలోకే వచ్చాయి. ఇక ఉదగమండలంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య ప్రత్యక్ష పోటీ జరగనుంది. కాంగ్రెస్?కు చెందిన ఇతర ముఖ్యమైన స్థానాల్లో శ్రీపెరుంబుదూర్?, కడలూరు, మైలాడుతురై, శివకాశి, కృష్ణగిరి, కన్యాకుమారి ప్రాంతంలోని విళవన్?కోడ్?, కిల్లియూర్? నియోజక వర్గాలున్నాయి.మరోవైపు వామపక్ష పార్టీలు వ్యూహాత్మకంగా అత్యంత ముఖ్యమైన స్థానాలను దక్కించుకున్నాయి. సీపీఐ తిరుప్పూర్? (నార్త్??), భవానినగర్?, సీపీఐ(ఎం) పళని, తిరువొత్తియూర్? స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టనుంది.వీసీకేకు కట్టుమన్నార్కోవిల్?, తిరుప్పోరూర్? లాంటి నియోజకవర్గాలను కేటాయించారు. ఎండీఎంకే మధురై సౌత్, సిర్కాళితో సహా పలు కీలక స్థానాలు దక్కాయి.

**మ్యానిఫెస్టో ఎప్పుడు :** ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని ఈ కూటమి, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మార్చి 29న తన మ్యానిఫెస్టోను విడుదల చేయనున్నట్లు పేర్కొంది.

**డీఎంకేలో 60 కొత్త ముఖాలు :** డీఎంకే ఈసారి చాలా జాగ్రత్తగా తన అభ్యర్థులను ఎంచుకుంది. ఇందులో అనుభవజ్ఞులతోపాటు, 60 మంది కొత్త వారికి అవకాశాలను కల్పించింది. డీఎంకే అభ్యర్థుల్లో 29 మంది న్యాయవాదులు, 17 మంది ఇంజినీర్లు, 15 మంది డాక్టర్లు, 7 పీహెచ్?డీ పట్టభద్రులు ఉన్నారు. అంతేకాదు 18 సీట్లను మహిళా అభ్యర్థులకు కేటాయించారు.

**గట్టిపోటీ తప్పదా? :** ఇప్పటికే ఏఐఏడీఎంకే, ఎన్?డీఏ కూటమి కలిసి పోటీ చేయాలని నిర్ణయించాయి. మరోవైపు విజయ్? నేతృత్వంలోని టీవీకే కూడా మొదటిసారి బరిలోకి దిగుతోంది. అయినప్పటికీ ప్రధాన పోటీ డీఎంకే, ఏఐఏడీఎంకేకు మాత్రమే ఉండొచ్చని అంచనాలున్నాయి. మరి తమిళ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో చూడాలి. 234 మంది సభ్యులు కలిగిన తమిళనాడు శాసనసభకు ఏప్రిల్? 23న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. పొరుగున ఉన్న పుదుచ్చేరిలోని 30 స్థానాలకు ఏప్రిల్? 9న ఎన్నికలు జరుగుతాయి. ఫలితాలు మే4 ప్రకటిస్తారు.

## ఉస్మానియా బిస్కెట్లలో విషం..

(మొదటిపేజీ తరువాయి..)

ఫ్యాక్టరీని సీజ్ చేశారు. యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన ఫుడ్ సేఫ్టీ విభాగం, నగరం నలుమూలలా ఉన్న మిగిలిన తినుబండారాల తయారీ కేంద్రాలపై కూడా నిఘా పెంచింది. బయట దొరికే ఆహార పదార్థాల విషయంలో వినియోగదారులు ఆచి తూచి వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. ముఖ్యంగా బ్రాండెడ్ కాని, అపరిశుభ్ర ప్యాకింగ్‌లో ఉండే బిస్కెట్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.